# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017
# సాంఘికశాస్త్రం
# (తెలుగు మీడియం)
# SET - I

**తరగతి : 10 (పేపర్ 2)** **మూల్యాంకనా సూత్రాలు**

---

**పార్టు - ఎ**

## SECTION - I

1. 1. సన్,మిన్,చుయి (లేదా) జాతీయవాదం,ప్రజాస్వామ్యం, సామ్యవాదం 1మా॥

2. లౌకిక, సామ్యవాదం (1/2 + 1/2) 1మా॥

3. 1) ఓటు విలువ తెలుసుకో – భవితను మలుచుకో

 2) బులెట్ కన్న బలమైనది బ్యాలెట్ 1మా॥

 (సూచన: ఏ ఇతర సరైన నినాదాలనైననూ పరిగణలోనికి తీసుకోవాలి)

4. తెలుగుదేశం, AIADMK, D.MK. etc., (1/2 + 1/2) 1మా॥

 (సూచన: విద్యార్థివ్రాసే ఇతర సరైన ప్రాంతీయ పార్టీలను పరిగణనలోనికి తీసుకోవాలి)

## SECTION - II

5. 1. హరిత విప్లవం పెరుగుతున్న జనాభాకు కావలసిన ఆహారాన్ని అందిస్తున్నది.

 2. తక్కువకాలంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే వంగడాలను హరిత విప్లవ ఫలితమే.

 3. పెరుగుతున్న జనాభాకు పౌష్టికాహారాన్ని అందించగలుగుతున్నది.

 4. పేదప్రజలకు కూడా ఆహారభద్రత కల్పించ గలిగింది.

 గమనిక:– విద్యార్థులు వ్రాసే ఇతర సరైన సామధానాన్నేనా పరిగణనలోనికి తీసుకోవాలి.

6. ప్రస్తుతం టెలికాం నిత్యవసమైపోయినది. తిండి, గుడ్డ, ఇళ్ళు, సెల్‌ఫోన్.... అవసరంగా మారిపోయాయి. గ్యాస్ బుక్ చేయడం దగ్గర నుండి మీ భూమి వివరాలు తెలుసుకోవడానికి ..... ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, చివరికి మీరు పొందుతున్న గవర్నమెంట్ రాయితీలు కూడా మనకు టెలికాం ద్వారా అందుతున్నాయి. మార్కెట్ ధరల వివరాలు... ఇలా అనేక రకాలుగా టెలికం రంగం ప్రస్తుత జీవన విధానం పై ప్రభావం చూపుతున్నాయి...

 సూచన:– విద్యార్థి రాసే ఇతర సరైన సమాధానాన్ని పరిగణనలోనికి తీసుకోవాలి.

7. రెండు ప్రపంచ యుద్ధాల ప్రభావం తరువాత చరిత్ర పై ప్రస్తుతం కూడా వుంది. ముఖ్యంగా

 1. మొదటి ప్రపంచయుద్ధంలో కోటిమంది రెండవ ప్రపంచయుద్ధంలో 2.5 కోట్ల మంది చనిపోయారు.

 2. ఆసియా, ఆఫ్రికా ఖండాలలో వలసపాలిత ప్రాంతాలు స్వాతంత్ర్యం ఉండి కొత్త దేశాలుగా ఏర్పడ్డాయి. ఉదాహరణ: ఇండియా

 3. ద్విదృవ ప్రపంచం (అమెరికా–రష్యా) పెత్తనం ప్రారంభం

 4. ప్రపంచ శాంతి, మానవ హక్కుల కోసం..... వి.నెం. ఏర్పడింది.

 (ఏవేని సంబంధిత 2 పాయింట్లు ) 2మా॥

8. ఎ) కోడియ, సింగప్పన్, ఫిలిఫ్ఫిన్, థాయ్‌ల్యాండ్ మొదలగునవి. 1మా॥

 బి) ఇండియా, చైనా, మంగోళియా, ఆస్ట్రేలియా మొదలగునవి. 1మా॥

9. **కాలక్రమ పట్టిక**

| | | |
|---|---|---|
| 1914–1918 | : | మొదటి ప్రపంచయుద్ధం |
| 1917 | : | రష్యా విప్లవం |

| | | |
|---|---|---|
| 1919 | : | వర్సయిల్స్ సంధి |
| 1919 | : | నానాబాతి సమితి |
| 1929 | : | ఆర్థిక మాంధ్యమం |
| 1939–1945 | : | రెండవ ప్రపంచయుద్ధం |
| 1945 | : | ఐక్యరాజ్య సమితి ఆవిర్భావం |

( ఇలా ఏదేని నాలుగు ప్రధాన సంఘటనలు రాస్తే 2మా॥ )

2. ప్రభుత్వం యొక్క నియమనిబంధనలను అనుసరించడం
3. మెరుగైన వైద్యసదుపాయాలు
4. సామాజిక భద్రత
5. ఖచ్చితమైన పనిగంటలు
6. సెలవులు, సెలవులలో వేతనం 2మా॥

## SECTION - III

10**(ఎ)** 1) జార్ చక్రవర్తుల పాలన అంతం అయింది.

2) భూమిని భూస్వాములు నుంచి లాక్కొని లేనివారికి పంచడం జరిగింది.

3) అసమానతులు, పుట్టుక, లింగం, భాష వివక్షత లేని నిర్మించటానికి యు.ఎస్.ఎస్.ఆర్. ప్రయత్నించింది.

4) పంచవర్ష ప్రణాళికలు అమలు చేసి అభివృద్ధిని వేగవంతం చేసారు.

5) ఉమ్మడి క్షేత్రాల వ్యవసాయం, భూములు, పరికరాలు, యంత్రాలు, పశువులు ఉమ్మడి సొత్తుగా మారాయి.

6) పరిశ్రమలు ప్రభుత్వ ఆధీనంలో వుండేవి, ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్మేవారు.

7) పౌరులందరికి పూర్తి ఉపాధి కల్పించారు.

8) అందరికి అక్షరాస్యత, ప్రాథమిక విద్య అందించింది. 2మా॥

<u>**సవాళ్ళు:–**</u>

1) భూస్వాముల, పెట్టుబడిదారుల పట్ల హింసాత్మకంగా వ్యవహరించారు.

2) కమ్యూనిష్టుల చేతిలో అధికారం కేంద్రీకృతం అయింది.

3) ప్రతిపక్షాన్ని హింసాత్మకంగా నిర్మూలించారు.

4) వేగవంతమైన అభివృద్ధి వలన నాణ్యత కొరవడింది.

5) కష్టించే స్వభావం కరువైంది. (సొంత ఆస్తి లేకపోవడం)

ఏది ఏమైనా సమానత, జాతిస్వేచ్ఛ వంటి ఆదర్శల పట్ల ప్రపంచ ప్రజలందరిలో యు.యస్.యస్.ఆర్. స్ఫూర్తి నింపింది. హింస మినహా భారత జాతీయ నాయకులు 1917 విప్లవం ద్వారా స్ఫూర్తి పొందారు.

( ఏవేని 2 మార్కులు 2 సవాళ్ళు 4 మార్కులు )

**లేదా**

**(బి)** భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వడానికి అంగీకరించిన బ్రిటన్ భారతదేశాన్ని రెండుగా (పాకిస్తాన్–ఇండియా) గా విభజించింది. అయితే బ్రిటీస్ ఇండియాకు స్వాతంత్ర్యం ఇచ్చిన... బ్రిటీష్ అధికారం క్రిందవున్న సుమారు 550 సంస్థానాల విషయం బ్రిటన్ అవి భారత్‌లోనైనా చేరవచ్చు లేదా పాకిస్తాన్ లోనైనా చేరవచ్చని అదిలేకపోతే స్వతంత్ర్యంగా వుండవచ్చని ప్రకటించింది. అయిన ఆ సంస్థానాల ప్రజలకు రాజరీకంలో కొనసాగాలని లేదు. దాంతో కాంగ్రెస్ ఆ స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనమై కొత్త రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరింది. ఈ సందర్భంలో సర్దార్ పటేల్ గారు కీలక భూమిక నిర్వహించారు. రాజరిక కుటుంబాలతో చర్చించి, హెచ్చరించి వాటిని భారతదేశంలో విలీనం చేసేలా ఒప్పించారు. అయితే కాశ్మీర్, హైదరాబాద్ మాత్రం 1947నాటికి విలీనం కాలేదు. తిరిగి రెండు సంవత్సరాలలోనై ఇవి కూడా భారతదేశంలో విలీనం అయ్యేటట్లు చేసారు. సంస్థానాల ప్రభువులకు రాజరిక భరణం ఇచ్చేవారు. తిరిగి 1971లో రద్దుచేసారు.

(విలీన విధానాన్ని వ్యక్తం చేస్తూ ఏవైనా 4 పాయింట్లకు 4 మార్కులు 4×1=4మా॥)

11.**(ఎ)** ఎ) జమ్ము అండ్ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (జె.కె.యస్.సి) 1మా॥

బి) ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రానప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు కలసి (ఎన్నికల ముందుకాని, తరువాత కాని) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే వాటిని సంకీర్ణ ప్రభుత్వాలు అంటారు. 1మా॥

సి) తమిళనాడు 1మా॥

డి) 1996–1998 1మా॥

**లేదా**

**(బి)** ఎ) రెండు ప్రపంచయుద్ధాలు జరగటం (లేదా) ఆయుధపోటీ, ప్రాణాంతక ఆధునిక ఆయుధాలు 1మా॥

బి) 44.4 మిలియన్ల మంది 1మా॥

సి) 1.6 మిలియన్లు 1మా॥

డి) నిరాయుధికరణ, శాంతి చర్చలు, యుద్ధ నివారణ చర్యలు 1మా॥

**సూచన:–** (పోలికలు 2×1=2మార్కులు, తేడాలు 2×1=2 మార్కులు)

12.**(ఎ)** ఎ) ఉందనే నేను భావిస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సం॥ లైనా ఇంకా ప్రపంచంలో అత్యధిక బీదలు గల దేశంగా భారతదేశం వుండటానికి అవినీతి ఒక కారణం. నిజమైన పేదలు చేరాలంటే

1) అధికార వికేంద్రికరణ అమలు చేయాలి.
2) అవినీతి పరులకు కఠినమైన శిక్షలు వేయాలి.
3) నగదు బదిలీ (లబ్దిదారుని ఖాతాలోకి) అమలు చేయాలి.
4) 1000/500 రూపాయల నోట్లను నిషేదించాలి.
5) లావాదేవీలన్నీ కూడా ఆన్‌లైన్‌లో జరిగేలా చేయాలి.
6) ఎన్నికల ఖర్చును ప్రభుత్వమే భరించాలి.
7) ప్రజలను చైతన్య పరచాలి.
8) పాలనలో పారదర్శకత పెరగాలి.

(ఏవైనా సరియైన 4 పాయింట్లకు 4 మార్కులు )

**లేదా**

**(బి)** <u>ప్రయోజనాలు:–</u>

1) బహుళపార్టీ వ్యవస్థ వలన వివిధ ప్రాంతాల వారి ఆకాంక్షలకు అవకాశం లభిస్తుంది. 2మా॥

2) ఏకపార్టీ నిరంకుశానికి అవకాశం ఉండదు. 2మా॥

3) అన్ని వర్గాల వారికి ప్రాతినిధ్యం లభిస్తుంది.

బహుళ పార్టీ వ్యవస్థ వల్ల కూడా కొన్ని సమస్యలు ఉన్నాయి.

<u>సమస్యలు:–</u>
1. అస్థిర ప్రభుత్వం
2. సత్వర నిర్ణయాలు కష్టం
3. రాజకీయ అవినీతికి అవకాశం
4. ఏ ఒక్కపంథా లేకపోవడం.

అయినప్పటికీ భారతదేశానికి ఏకపార్టీ వ్యవస్థ కంటే బహులపార్టీ వ్యవస్థే అనుకూలం. 2మా॥

13. **(ఎ అండ్ బి)** ఒరల్డ్ అవుట్‌లైన్ మ్యాప్ పాయింట్ …………

**పార్టు - బి**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 14(డి) | 15(సి) | 16(బి) | 17(సి) | 18(డి) | 19(సి) | 20(ఎ) |
| 21(బి) | 22(ఎ) | 23(డి) | 24(బి) | 25(బి) | 26(బి) | 27(సి) |
| 28(బి) | 29(సి) | 30(బి) | 31(సి) | 32(బి) | 33(డి) | |